తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
21, మే, 2026

# ఉత్తమ ప్రతిభకు పురస్కారాలు...




**- పది ప్రతిభావంతులకు నగదు, ప్రశంసా పత్రం**

**- టిజిఐఐసి చైర్మన్, కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం**

**సంగారెడ్డి ప్రతినిధి, మే 17 (జనంసాక్షి) :** పదవ తరగతి వార్షిక పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా "విద్య విజయోత్సవం" వేడుకలను ఆదివారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

విద్యా, క్రీడా రంగాల్లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట ప్రతిభ కనబరిచిన 11 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.10 వేల నగదు చెక్కు, ప్రశంసా పత్రం, జ్ఞాపికలను అతిథులు అందజేశారు.

ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ జూనీయర్ కళాశాలల విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సంగారెడ్డి జిల్లాకు, తమ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షించారు. సమాజ అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు.

**నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు...**

కే.మౌనిక (592/600),యన్.ధనలక్ష్మి (588/600),లకు రూ.10000 కొండాపూర్ మండలం మల్కాపూర్ జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల పెద్దపట్నం ధరణి జడ్‌పిహెచ్‌ఎస్ యెద్దుమైలారం, కంది పదో తరగతిలో తృతీయ ర్యాంక్ (588/600) ఎ.గాయత్రి గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000) ఎం. అరవింద గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ ఇంటర్మీడియట్‌లో ప్రథమ ర్యాంక్ (992/1000) బి. నిఖిత గురుకుల బాలికల కళాశాల, జహీరాబాద్ ఇంటర్మీడియట్‌లో ద్వితీయ ర్యాంక్ (991/1000) కె.రుత్విక రెడ్డి జడ్‌పిహెచ్‌ఎస్ బీరంగూడ, అమీన్‌పూర్ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఎం.స్మితక జడ్‌పిహెచ్‌ఎస్ కాను



కుంట, ఆర్‌సీ పురం వుషు క్రీడలో ముఖ్యమంత్రి కప్–2025 విజేత వి. ప్రియాంక కస్తూర్బా బాలికల విద్యాలయం, పుల్కల్ జాతీయ స్థాయి ఆత్యా పాత్యా క్రీడాకారిణి కమ్మరి పూజ కస్తూర్బా బాలికల విద్యాలయం, కొండాపూర్ ఇంటర్మీడియట్(ఎం పి హెచ్ డబ్ల్యు లో ఫస్ట్ ర్యాంక్ (965/1000) లక్ష్మి పద్మావతి తెలంగాణ మోడల్ పాఠశాల, వెలిమల ఇంటర్మీడియట్ ఎం ఈ సి విభాగంలో ప్రథమ స్థానం (912/1000).

అలాగే పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించి వారిని ఉత్తీర్ణులుగా తీర్చిదిద్దిన ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బందిని ప్రత్యేకంగా అతిథుల చేతుల మీదుగా సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం కొండాపూర్ మండల విద్యాధికారి దశరథ్, మల్కాపూర్ జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలోజిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, అదనపు సంచాలకులు శంకర్, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు, మండల విద్యాశాఖ అధికారులు జిల్లా విద్యా సమన్వయ మండలి కార్యదర్శి లింబాజీ, బాలయ్య, తాజుద్దీన్, భీమగొండ, వెంకటస్వామి, సిద్ధారెడ్డి, వివిధ మండలాల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# వజ్రోత్సవ వేడుకల్లో ఆకట్టుకున్న మామిడి ప్రదర్శన

**- ఉద్యాన పంటల విస్తరణకు రైతులు ముందుకు రావాలి**

**- హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష**


**సంగారెడ్డి ప్రతినిధి, మే 17 (జనంసాక్షి) :** ఉద్యాన శాఖ అందిస్తున్న ప్రోత్సాహక పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని పండ్ల తోటల విస్తీర్ణాన్ని పెంచుతూ అధిక ఆదాయం పొందాలని హార్టికల్చర్ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష సూచించారు. ఆదివారం సంగారెడ్డి ఫల పరిశోధన కేంద్రంలో నిర్వహించిన వజ్రోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆమె, కార్యక్రమాన్ని ప్రారంభించి ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శనను పరిశీలించారు.వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన మామిడి ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఫల పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో వివిధ రకాల మామిడి పండ్లను ప్రదర్శించగా, మెదక్, సంగారెడ్డి, సిద్ధిపేట జిల్లాల నుండి అధిక సంఖ్యలో రైతులు పాల్గొని ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష మాట్లాడుతూ, ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో పండ్ల తోటల విస్తీర్ణం పెంపు కోసం రైతులకు అనేక ప్రోత్సాహక పథకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉద్యాన పంటల సాగు విస్తరణ ద్వారా అధిక ఆదాయం పొందాలని సూచించారు.జిల్లా ఉద్యాన అధికారి పి. సోమేశ్వరరావు మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలో సుమారు 16 వేల ఎకరాల్లో మామిడి సాగు జరుగుతోందని తెలిపారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను అనుసరిస్తూ నాణ్యమైన మామిడి పండ్ల ఉత్పత్తి చేపడితే విదేశాలకు ఎగుమతులు చేసి అధిక లాభాలు పొందవచ్చున్నారు. ఉత్తమ దిగుబడుల సాధనకు నాణ్యమైన మొక్కలు






ఎంతో అవసరమని పేర్కొంటూ, ఫల పరిశోధన కేంద్రం ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల నాణ్యమైన మొక్కలను సంగారెడ్డి జిల్లా రైతులకు అందజేస్తోం దన్నారు.తెలంగాణ రాష్ట్రానికి ఫల పరిశోధన కేంద్రం ఒక విలువైన ఆస్తిగా నిలుస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ పి. సురేష్, డాక్టర్ కె. వెంకటలక్ష్మి, డాక్టర్ బాబు, డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, శాస్త్రవేత్తలు మౌనిక, నవీన్, నితీష్ కుమార్, ఉద్యాన అధికారులు, ఉద్యాన విస్తరణాఅధికారులు, డ్రిప్ మరియు గోద్రెజ్ ఆగ్రోవెట్ సంస్థ ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌కి తన రెండు కళ్ళును దానం చేసిన తోష శ్రావణ్



**కొల్చారం, మే 17, (జనంసాక్షి):** కుటుంబ కలహాలతో పాయిజన్ తీసుకొని మరణించిన తోశ శ్రావణ్ కళ్ళను గాంధీ ఆసుపత్రిలో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ కి తన రెండు కళ్ళను దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ మాట్లాడుతూ.. ఈ సందర్భం గా ప్రతి ఒక్కరికి ఈ అవయవ దానంలో అవగాహన కల్పించుకొని మనం మరణించిన గాని మరో నలుగురికి మన ఆర్గాన్స్ తోటి కొత్త జీవితం ఇచ్చేందుకు అందరు కూడా ముందుకు రావాలని తన రెండు కాళ్ళను ఎల్వి ప్రసాద్ ఇన్స్టిట్యూట్ కి దానం చేసిన శ్రావణ్ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటామని తెలిపారు క్షణికావేశ నిర్ణయాలతో తమ నిండు నూరేళ్ల జీవితాన్ని అర్ధాంతరంగా ముగించుకోవద్దని అందరికీ తెలియజేస్తూ ఏ సమస్యకైనా పరిష్కారం ఉంటదని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాపూర్ గ్రామ పదవ వార్డు సభ్యుడు తోషా నవీన్ కుమార్, మాజీ వార్డ్ సభ్యులు అరికెల శ్రీనివాస్ ,అరికెల వసంత, ప్రవీణ్ ,అరికెల ఎగొండ, ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు మహేష్ కొల్చారం హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి యూత్ వీక్ సెలబ్రేషన్స్ 2026

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

**గద్వాల నడిగడ్డ, మే 17 (జనంసాక్షి);** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా యువజన, క్రీడాశాఖ ఆధ్వర్యంలో "యూత్ వీక్ సెలబ్రేషన్స్-2026" కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై అవగాహన, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఈ నెల 18వ తేదీ నుండి 23వ తేదీ వరకు జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. మే 18 ఫిట్ అండ్ యాక్టివ్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా 5కే రన్, మారథాన్, 2కె.ఎం వాక్ థాన్, యోగా, జుంబా, ఫిట్‌నెస్ అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయి.మే కెరీర్, స్కిల్ డెవలప్‌మెంట్ డే సందర్భంగా కెరీర్ గైడెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అవగాహన, పోటీ పరీక్షలపై అవగాహన కార్యక్రమాలు. మే 20 యూత్ లీడర్షిప్ సమ్మిట్ లో భాగంగా లీడర్‌షిప్ సెషన్స్, మోటివేషనల్ టాక్స్, యూత్ పార్లమెంట్ మరియు వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు. మే 21 ప్లే అండ్ పార్టిసిపేట్ స్పోర్ట్స్ డే సందర్భంగా కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెటిక్స్, ఇతర గ్రామీణ క్రీడా పోటీలు నిర్వహించబడతాయి. మే 22 సర్వ్,సపోర్ట్ యూత్ ఫర్ క్లీన్ తెలంగాణ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, మొక్కలు నాటడం, శుభ్రత డ్రైవ్స్ మరియు అవగాహన ర్యాలీలు నిర్వహించబడతాయి. మే 23 కనెక్టింగ్ టాలెంట్ విత్ ఆపర్చునిటీస్" కార్యక్రమంలో భాగంగా మెగా జాబ్ మేళా, ఉద్యోగ నమోదు, ఇంటర్వ్యూలు,కెరీర్ కౌన్సిలింగ్ మరియు ప్లేస్‌మెంట్ సపోర్ట్ కార్యక్రమాలు నిర్వహించబడతాయి. జిల్లాలోని యువత, విద్యార్థులు, క్రీడాకారులు ప్రజలు ఈ కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోరారు.



# ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి : ఎస్పీ వినీత్

**నారాయణపేట జిల్లా బ్యూరో మే 17 (జనంసాక్షి):** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్న సందర్భంలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని ఒక ప్రకటన తెలియజేశారు.ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా వాట్సాప్ నందు టెలిగ్రామ్ నందు సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లడం లాంటి సంభవి స్తుందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తత ప్రధానాస్త్రంగా ఉంటుందని తెలిపారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే (గోల్డెన్‌హవర్)లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయడం మొదటి కర్తవ్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్, యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటివి జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు. సైబర్ క్రైమ్ నేరగాళ్లు వినియోగిస్తున్న పద్ధతిని తెలియజేస్తూ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు ముఖ్యంగా డబ్బులను వారి సొంత వెబ్సైట్‌ల నందు ఇన్వెస్ట్మెంట్ చేసిన దానికన్నా ఎక్కువగా చూపిస్తారని ఒకవేళ డబ్బులను తీయాలి అనుకుంటే రాకుండా ఉంటాయని తెలియచేశారు. జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ గారు తెలిపారు.



## మొన్న ఐపీఈ
## నిన్న జేఈఈ నేడు టీజీ-ఈఏపిసెఈటి

**- పరీక్ష ఏదైనా జాగృతి నెంబర్-1**



**వనపర్తి రూరల్, మే 17, (జనంసాక్షి):** ఆదివారం విడుదలైన టీజీ-ఈఏపిసెఈటి 2026 ఫలితాలలో మా జాగృతి కళాశాల విద్యార్థులు ఇంజనీరింగ్ విభాగంలో సిహెచ్. అర్జున్ 4445 ర్యాంక్, రాహుల్ 4972 ర్యాంకులు సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించి జిల్లా నెం.1 గా నిలిచారు అదే విధంగా మీనా 13363, అగ్రికల్చర్ విభాగంలో కె. శిల్ప 10564, ఎన్. అర్చన 14698, వంటి అత్యుత్తమ స్టేట్ ర్యాంకులు సాధించారు, 5 వేల లోపు ర్యాంకులు సాధించిన విద్యార్థులు ఇద్దరు, 15 వేల లోపు ర్యాంకులు ఐదుగురు, 30 వేల లోపు ర్యాంకులు 15 మంది విద్యార్థులు, ర్యాంకులు సాధించడం జరిగింది టీజీ-ఈఏపిసెఈటి లో 123 మంది కోచింగ్ తీసుకోగా 96 మంది విద్యార్థులు ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగంలో అర్హత సాధించి వనపర్తి జిల్లాలో సరికొత్త రికార్డును సృష్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యజమాన్య సభ్యులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో
## భాగంగా 7వ రోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల




**శ్రీరంగాపూర్ మే 17 (జనంసాక్షి):** శ్రీరంగాపూర్‌లో విద్యా విజయోత్సవం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, మరియు వారి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఈ.జే. మోసెస్ గారు (ఐపిఈ)మార్చి 2026 వార్షిక పరీక్షల ఫలితాల గురించి వివరించి, 2026-2027 విద్యా సంవత్సరంలో ప్రవేశాల పెంపు కోసం తల్లిదండ్రులు మరియు ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీరంగాపూర్ గ్రామ సర్పంచ్ మద్దిలేటి కళాశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని మరియు సమీప గ్రామాల నుంచి ఎక్కువ అడ్మిషన్లు వచ్చేలా ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసి సహకరించి విద్యా విజయోత్సవము కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్య ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రాజేంద్ర ప్రసాద్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీహరి రాజు మాట్లాడుతూ కళాశాల అభ్యున్నతి కి తమ వంతు సహాయం అందిస్తామని , కళాశాల అధ్యాపక బృందంతో కలసి పని చేస్తామని తల్లిదండ్రుల సమక్షంలో మాట ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ 2025-2026లో విజయం సాధించిన ప్రతి విద్యార్థికి సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, శ్రీధర్, ఆశా జ్యోతి,జె. కురుమూర్తి, కృష్ణమూర్తి, వెంకటకృష్ణ, సదయ్య, ఇలియాత్ హుస్సేన్ మరియు సీనియర్ అసిస్టెంట్ వెంకటన్న పాల్గొన్నారు.

## పాలమూరు -
## రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలి

**- ఆలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు జేఏసీ వినతి**



**అలంపూర్, మే 17(జనంసాక్షి):** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఉమ్మడి పాలమూరు జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులను వెంటనే పూర్తి చేసి, దానికి జాతీయ హోదా కల్పించాలని మలిదశ తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకు ఆదివారం వారు వినతి పత్రము ఇచ్చారు. పాలమూరు జిల్లా రైతులకు నష్టం చేకూరుస్తున్న దిండి ప్రాజెక్టు పనులను తక్షణమే నిలిపివేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వలిసార్, కన్వీనర్ ఇల్లూరి వెంకట్రామయ్య శెట్టి, మున్సిపల్ చైర్మన్ పిండి జయరాములు, మాజీ ఎంపీపీ సుదర్శన్ గౌడ్, మాజీ టెంపుల్ చైర్మన్ నారాయణ రెడ్డి, కౌన్సిలర్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర చీఫ్‌ను
## కలిసిన రఘు రామయ్య గౌడ్

**- పార్టీని పటిష్టం చేస్తా**



**నారాయణపేట మే 17(జనంసాక్షి):** ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షునిగా నియమించిన సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావును ఆదివారం కే.రఘు రామయ్య గౌడ్ కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ,పాలమూరు ఎంపీ.డి కే. అరుణమ్మ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆనంద్ గౌడ్ అని కలసి వారిని శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా రఘు రామయ్య గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి రాష్ట్ర మోర్చా కమిటీలో అవకాశం కల్పించిన ఎంపీ. అరుణమ్మ, రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజి ఈ కార్యక్రమంలో మహబూబ్ అలీ, జి.ఆర్ రెడ్డి,పగడాకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సేవ నిరతను చాటుకున్న గుంజేటి సర్పంచ్

**- రూ:60 వేల విలువ గల శవపేటిక అందజేత**



**న్యాల్‌కల్, మే 17,(జనంసాక్షి) :** మండలంలోని గుంజేటి గ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు దేశెట్టి పాటిల్ మరో మారు తన సేవ నిరతను చాటుకున్నాడు. తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, అనారోగ్య సమస్యలు, సాధారణ మరణాలు, తదితర అవసరాలను దృష్టిలో ఉంచుకుని పేదలకు కొంతలో కొంతమేరకైనా ప్రయోజనం సమకూరేందుకు తనవంతుగా చేయూతను అందించేందుకు దృష్టి సారించాడు. ఆదివారం మండలంలోని రేజింతల్ గ్రామ శివారు, పులిగుంత ఆవరణలోని క్రైస్తవ ప్రార్థనాలయంలో ప్రధాన క్రైస్తవ ప్రవచకుడు ప్రశాంత్ కుమార్ కు అందజేశారు. దాదాపు రూ:60 వేల విలువ గల శవపేటిక (ఫ్రీజర్)ను అందజేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ప్రభాకర్, తదితర క్రైస్తవ భక్తులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఐదు ట్రాక్టర్లు పట్టివేతకేసునమోదు

**- ఎస్సై కురుమూర్తి**



**కల్వకుర్తిరూరల్, మే 17, (జనంసాక్షి):** నాగర్‌కర్నూలు జిల్లా రఘుపతిపేట గ్రామం, రామగిరి నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న 5 ట్రాక్టర్ల నుపట్టు కొని అట్టి ట్రాక్టర్ డ్రైవర్‌లు, అక్రమంగా ఇసుక చేరవేరుస్తున్న ట్రాక్టర్ యాజమానుల పైన కేసులు నమోదు చేయడం జరిగిందని కల్వ కుర్తి ఎస్ఐ సుగూరి కురుమూర్తి తెలిపారు. ఇకనుంచి ఎవరైనా అక్రమ ఇసుకరవాణాకుపాల్పడితే వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామని, ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్సై సుగురికురుమూర్తి అన్నారు.

## 19న జిల్లా క్రికెట్ జట్ల ఎంపిక

**నారాయణపేట మే 17(జనంసాక్షి):** జిల్లాస్థాయి అండర్ 12,14,16 ఏళ్ల లోపు జిల్లా స్థాయి క్రికెట్ జట్లను ఈ నెల 19న నారాయణపేట మినీ స్టేడియంలో ఎంపిక చేయనున్నట్లు సమ్మర్ క్రికెట్ క్యాంపు ఇంఛార్జి రమణ తెలిపారు.ఎంపికైన జట్లు త్వరలో ఏండిసిఎ ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో ఈ జట్లు నారాయణపేట జిల్లా తరపున పోటీ లో పాల్గొంటాయని తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**నారాయణపేట మే 17(జనంసాక్షి):** లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట, ఏషియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ యురాలజీ వారిచే లయన్ కె. శివకుమార్ రెడ్డి, లయన్ ఎమ్మెల్యే డా.పర్ణికారెడ్డి మార్గదర్శకత్వంలో, ప్రముఖ యురాలజిస్ట్ డా.విశ్వజిత్ రెడ్డి పర్యవేక్షణలో, ఏషియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ, యురాలజీ వారి డాక్టర్ల బృందంచే నారాయణపేటలో ఆదివారం ఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరం విజయవంతం అయింది.ఈ శిబిరంలో పలు గ్రామాల నుండి 200 మందికి పైగా ఉచిత సేవలు ఉపయో గించుకున్నారు. వారిలో దాదాపు 80 మందికి పైగా పేషెంట్స్‌కి తదుపరి చికిత్సలు అవసరం ఉండగా వారిని ఆసుపత్రులకు వెళ్ళాలని సూచించారు. అక్కడ కూడా అతి తక్కువ ఖర్చుతో చికిత్స అందిస్తామని డా విశ్వజిత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ లయన్ హరినారాయణ భట్టాడ్, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ సరిత భట్టాడ్, డా విజయ్, కౌన్సిలర్ రాజేష్ ఘూట్, నాయకులు కోట్ల రవీంద్ర రెడ్డి, టౌన్ అధ్యక్షుడు సలీం, వెంకటేష్ గౌడ్ మరియు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా కృత్తికా నక్షత్ర వేడుకలు



**సంగారెడ్డి టౌన్ మే 17 (జనంసాక్షి):**సంగారెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కృత్తికా నక్షత్ర వేడుకలు దేవాల కమిటీ చైర్మన్ తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాలు, పండ్లరసాలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలను జరిపించారు. మహిళలు సామూహిక కుంకుమార్చనలు నిర్వహించి లలిత సహస్ర పారాయణం చదివారు. వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పల్లకి సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికమాసం మొదటి రోజు సందర్భంగా అమ్మవారికి వాయనాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు మ్యాడం రాధా కిషన్, ఆమెటి మహేందర్ కోశాధికారి జూలకంటి మల్లేశం, కార్యనిర్వాహక కార్యదర్శి కొంపల్లి విద్యాసాగర్, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు

## దేశవ్యాప్త మెడికల్ షాపుల బంద్ పై మంత్రి వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేత



**మక్తల్, మే 17 (జనంసాక్షి):** ఈ నెల 20వ తేదీన దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల ఒకరోజు బంద్ పై మక్తల్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రి వాకిటి శ్రీహరికి ఆదివారం రోజు మక్తల్‌లోని ఆయన నివాసంలో వినతి పత్రం అందించారు. ఆన్‌లైన్‌లో మెడికల్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల వినియోగంను నివారించాలని, దీంతో సరైన పద్దతిలో వైద్యం అందకపోవడం, నకిలీ బెడద ప్రమాదం ఉందని, ఆన్‌లైన్ నుంచి మందుల అమ్మకాలను వెంటనే రద్దు చేయాలని కోరుతూ, ఈనెల 20వ తేదీన జాతీయస్థాయిలో మెడికల్ షాపుల బంద్కు సహకరించాలని మంత్రిని కోరినట్టు మక్తల్ పట్టణ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు మధు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో ఉమ్మడి జిల్లా మెడికల్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఖాజా మొయినుద్దీన్, టౌన్ అసోసియేషన్ సెక్రటరీ సుధాకర్ తదితరులు ఉన్నారు.

## వరి ధాన్యం అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలి

**- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్**



**వనపర్తి బ్యూరో మే17 (జనంసాక్షి):** గోదాంలు, మిల్లుల వద్ద వరి ధాన్యం అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం అదనపు కలెక్టర్ ఖిల్లా గణపురం మండలంలోని కిల్లా అగ్రో గోదాం (మానాజీపేట), శ్రీరామ ఇండస్ట్రీస్, లక్ష్మీనరసింహ మిల్స్‌లను సందర్శించి వరి ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా గోదాంలు, మిల్లుల వద్ద వరి ధాన్యం అన్‌లోడింగ్ పనులను వేగవంతం చేయాలని సంబంధిత నిర్వాహకులు, అధికారులకు సూచించారు. లారీలను ఎక్కువసేపు వేచి ఉండే పరిస్థితి రాకుండా వెంటనే అన్‌లోడింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానికి ధాన్యం అన్లోడింగ్ పూర్తిచేసి, రవాణా వ్యవస్థను సమన్వయంతో నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను కూడా వేగంగా తూకంచేసి పూర్తిచేయాలని సూచించారు. తహసిల్దార్ సుగుణ, ఇతర అధికారులు తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ మైనార్టీ సమాజమంతా ఐక్యతగా పనిచేద్దాం

**- మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీ**



**వనపర్తి బ్యూరో మే 17 (జనంసాక్షి):** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత వ్యవస్థను, పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీలో చిత్తశుద్ధిగా పనిచేస్తున్న కాంగ్రెస్ మైనార్టీ సమాజమంతా ఐక్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయానికి మైనార్టీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఇర్ఫాన్ అలీతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు హాజరై సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మైనారిటీ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ఇర్ఫాన్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షునిగా ఉంటూ అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ.. మైనార్టీ కమిటీ సమావేశాలను ఏర్పాటు చేసి కమిటీ నిర్మాణానికి సంబంధించిన అంశాలను మైనార్టీ సీనియర్ నాయకులతో చర్చించడం జరిగిందన్నారు.మైనార్టీ సెల్ జిల్లా , పట్టణ, మండలాల అధ్యక్షులుగా ఎన్నికల కోసం దరఖాస్తు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడేవారు, ఆశావాహులను కోరడమైనది అన్నారు. మైనార్టీ నాయకులకు సంబంధించిన ఏ విషయమైనా జిల్లా డిసిసి అధ్యక్షులు శివసేన రెడ్డి కి తప్పక తెలియజేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, మైనార్టీ నాయకులు అక్తర్, ఎండి బాబా, డాక్టర్ కమ్మర్ రెహమాన్, ఎండి పాషా, పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీసస్ బ్లెస్సింగ్ చర్చిలో యేసయ్య ఆత్మీయ ఉజ్జీవ సభలు ఘనంగా నిర్వహించిన స్థానిక సంఘ పాస్టర్ జాన్ రామస్వామి

**- ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ బృంగిరత్నమాల ఆనంద్ కుమార్**

**కల్వకుర్తిరూరల్ మే 17, (జనంసాక్షి):** స్థానిక జీసస్ బ్లెస్సింగ్ చర్చి, కల్వకుర్తి మున్సిపాలిటీలో దేవర కొండ రోడ్ నందు మే ,14 ,15 ,16తేదిలలో యేసయ్య ఆత్మీయ ఉజ్జీవ సభలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సభలలో స్థానిక సంఘ కాపరి జాన్ రామస్వామి మూడు దినములు ఉజ్జీవ సభలను ఉద్దేశించి ప్రసంగించారు దేవుని కి నమ్మకముతో యథార్థమైన మనసుతో నీ పొరుగు వారిని ప్రేమించాలని నీ తల్లి తండ్రులను సన్మానించాలనీ ఈర్ష ద్వేషాలు విడిచిపెట్టాలని ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని ఆత్మీయమైన భక్తిని అనుసరించుకోవాలని దేశం కోసం రాష్ట్రంలో ముఖ్యమంత్రి మంచి పరిపాలన అందించే విధంగా అధికారుల కోసం ప్రజాప్రతినిధులు రైతుల కోసం ప్రార్థనలు చేశారు.ఇసభలకు అతిథులుగా మున్సిపల్ చైర్మన్ రత్నమాల బృంగి ఆనంద్ కుమార్, మండలకాంగ్రెస్ అధ్యక్షులు బాల్ రెడ్డి హాజరై క్రైస్తవ సమాజంతో పాటు పాల్గొని ప్రసంగించారు.ఈ సమావేశాలు జీసస్ బ్లెస్సింగ్ చర్చ్ సభ్యులు డి ఎఫ్రా బి,శేఖర్,కే విజయ్ కుమార్, హెచ్ నరేష్,రమేష్, యెహోరాం,పి.జాన్ స్టివెన్ సన్ మరియు సంఘస్తులు నిర్వహించారు కల్వకుర్తి మున్సిపాలిటీ




మరియు పరిసర సంఘాల నుండి అనేకులు ఈ మీటింగ్లలో పాల్గొని దేవుని మహిమ పరిచారు పాస్టర్ జయరాజు పాస్టర్ కృపా శేఖర్ పాస్టర్ ప్రభాకర్ పాస్టర్ ఆనంద్ కుమార్, పాస్టర్ తిమోతి పాస్టర్ డానియల్ రాజ్ పాస్టర్ జాన్ బుచ్చయ్య పాస్టర్, భాస్కర్ పాస్టర్,శేషు పాస్టర్,జోసఫ్,వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని కల్వకుర్తి పట్టణ క్షేమం కొరకు అభివృద్ధి కొరకు ప్రార్థనలు చేశారు.

## రాజ్యసభ సభ్యుడిగా
# వేం నరేందర్ రెడ్డి ఎన్నికపై హర్షం

**- నల్లమల్ల సమస్యలు, ప్రవాస భారతీయుల ఇబ్బందులపై చర్చించిన అమరేందర్ రెడ్డి**

**ఉప్పునుంతల (జనంసాక్షి):** ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని సీఎం ప్రవాసీ ప్రజావాణి రాష్ట్ర కోఆర్డినేటర్ బొజ్జ అమరేందర్ రెడ్డి హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ ప్రభాకర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్ల మల్ల ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పశ్చిమాసియా దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా ప్రవాస భారతీయులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కూడా అమరేందర్ రెడ్డి వివరించారు. యుద్ధ



పరిస్థితుల వల్ల ఇబ్బందులకు గురైన తెలంగాణ వాసుల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని వివిధ దేశాల్లో హోటళ్లు, షెల్టర్లలో ఆశ్రయం కల్పించి ఆదుకున్న విషయాన్ని ప్రస్తావిస్తూ సీఎం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ప్రవాస తెలంగాణ ప్రజల భద్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు.

## క్రీడాకారులను
# సన్మానించిన జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలం



**మక్తల్, మే 17 (జనంసాక్షి):** గత మార్చి1న హైదరాబాద్ బండ్లగూడ నాగోల్ వాటర్ బోర్డ్ సెంట్రల్ గ్రౌండ్లో జరిగిన అస్మిత ఖేలో ఇండియా ఉమెన్స్ రాష్ట్రస్థాయి మహిళల సైక్లింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుండి 72 మంది బాలికలు పాల్గొనగా గద్వాల జిల్లా అలంపూర్ మండలం కూడవెల్లి గ్రామానికి చెందిన బోయ రఘు రాముడు సుజాత ల కూతుర్లు అక్కా చెల్లెళ్ళు సుకీర్తి, జయశ్రీ మహిళల రోడ్డు స్పీడ్ 10 కిలోమీటర్ల సైక్లింగ్ పోటీలలో సుకీర్తి వెండి పథకం, జయశ్రీ కాంస్య పథకం సాధించినందుకు వారికి ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.గోపాలం ట్రోఫీ, సర్టిఫికెట్, మెడల్ అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం మాట్లాడుతూ సైకిలింగ్ సర్టిఫికెట్ చాలా పవర్ఫుల్ అని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే, ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని క్రీడలలో సంపాదించిన సర్టిఫికెట్స్ పై చదువుల కొరకు, ఉద్యోగాల కొరకు స్పోర్ట్స్ కోటాలో ఉపయోగపడతాయని బి. గోపాలం తెలిపారు. జిల్లా సైకిలింగ్ అధ్యక్షుడు తాన్ సింగ్ సైకిల్ రైడర్స్ ను అభినందించారు.

## ధాన్యం కొనుగోలుకు
# సరిపడేంత లారీలను ఏర్పాటు చేయాలి

**- సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్**



**వీపనగండ్ల, మే 18 (జనంసాక్షి):** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామంలో రెండు కొనుగోలు కేంద్రాలకు లారీల కొరత ఉండటం వలన ధాన్యం తరలించక పోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, వంక గోపాల్ విమర్శించారు. వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన సిపిఐ పార్టీ సభ్యులు మాట్లాడుతూ కొత్తచెరువు వెనుక ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ బృందం సందర్శించి రైతుల సమస్యలు తెలుసుకున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తెచ్చి 20 రోజులైనా లారీల కొరత ఉండటం వలన రైస్ మిల్లులకు తరలించలేదన్నారు.కాంటాలు వేసి నెట్లో వేశారని వర్షం వస్తే తడిసి పొదయ్య ప్రమాదం ఉందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తాగునీరు,నీడ ఓ ఆర్ ఎస్ పాకెట్లు మెడికల్ కిట్ వంటి వసతులు లేవన్నారు. నీడ లేక కానుగ చెట్టు తాటి చెట్టు కింద కాలం గడుపుతున్నారని విమర్శించారు. కేంద్రంలో చిమ్మ చీకటిలో రాత్రిపూట వడ్లకు కాపలా కాస్తున్నారని విషపురుగుల భయం ఉందన్నారు. వెంటనే లారీల కొరత తీర్చాలని కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు కురుమయ్య,వేమన్న,గోపాల్, శివకుమార్ కాకం రాముడు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

**మల్దకల్ మే17(జనంసాక్షి):** మండలం పరిధిలోని అమరవాయి గ్రామంలోని ఆదివారం ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. అమరవాయి గ్రామానికి చెందిన ఈశ్వర్, గోవిందమ్మకు ఇందిరమ్మ ఇండ్లుమంజూరు చేశారు. నూతన గృహప్రవేశానికి ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్లు చేపట్టిన పథకం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడం లబ్ధిదారులు నూతన గృహప్రవేశం చేయడం చాలా సంతో



షంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైన ప్రజలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయించి వారికి విడతల వారీగా వారి ఖాతాలు డబ్బులను ఐదు లక్షల రూపాయలను నమోదు చేయడం జరిగింది. వాటికి తోడుగా లబ్ధిదారులు మరికొంత డబ్బులతో ఇంటిని అన్ని వసతులతో ఏర్పాటు చేసుకున్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన అపోహాలు పడాల్సిన అవసరం లేదు ఇల్లు కట్టించు కుంటే డబ్బులురావని అపోహలో నమ్మొద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి,సింగల్ విండోఅధ్యక్షుడు తిమ్మారెడ్డి, సర్పంచ్ తుమ్ కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న,నాయకులు తిమ్మారెడ్డి, రాధా కృష్ణారెడ్డి, అజయ్, చంద్రశేఖర్ రెడ్డి, మహేష్, డబ్బా రంగన్న పాల్గొన్నారు.

## అంకిరోనిపల్లి గ్రామ
# కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

**- అచ్చంపేట మండల అధ్యక్షుడు కొమ్ము బుచ్చి రాములు**



**అచ్చంపేట మే 17 (జనంసాక్షి):** అచ్చంపేట మండల పరిధిలోని గ్రౌండ్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా దొడ్ల నిరంజన్ యాదవ్. నూతన ఉపాధ్యక్షులుగా మూడవత్ జయపాల్ నాయక్ ని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామనాథం విజయ డైరీ చైర్మన్ నర్సయ్య యాదవ్ పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా పశువైద్య కేంద్రం

**- ఆరుబయటే విధులను నిర్వహిస్తున్న సిబ్బంది**
**- అధికారులకు ఫిర్యాదు చేసిన స్పందన లేదు**



**ఇటిక్యాల,మే 17(జనంసాక్షి):** ప్రభుత్వ భవనాలు నిర్మాణం అంటేనే కాంట్రాక్టర్ల ఇష్ట రాజ్యాంగా మారడంతో నిర్మించిన కొద్ది సంవత్సరాలకే కూలడానికి సిద్ధంగా ఉన్నాయి. దీంతో ఉద్యోగులు ఆరు బయటే విధులు నిర్వహిస్తున్నారు. ఇటిక్యాల మండల కేంద్రంలో గత పదిసంవత్సరాల క్రితం పశువైద్య కేంద్రంను లక్షల రూపాయల వ్యయం చేసి నిర్మించారు. నాణ్యత లోపంతో నిర్మించడంతో గత ఏడాది పైకప్పు పెచ్చులూడి పడడంతో సంబంధిత అధికారులకు పశువైద్యాధికారి భవనం దుస్థితిపై ఫిర్యాదు చేశారు. గత సంవత్సరం నుంచి అధిక వర్షాల కారణంగా పైకప్పు ప్రమాదకరంగా మారడంతో అందులో విధులు నిర్వహించేందుకు సిబ్బంది భయపడుతున్నట్లు తెలుపుతున్నారు. ఈసారి సైతం అధిక వర్షాల కారణంగా మరింత ప్రమాదకరంగా మారడంతో ఆరుబయటే విధులు నిర్వహిస్తున్నట్లు సిబ్బంది తెలుపుతున్నారు. పశువైద్య కేంద్రం గురించి సంబంధిత ఉన్నతాధికారులకు విన్నవించాం. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, ఆస్పత్రిలో మందులు తీసుకోవడానికి భవనం లోపలికి వెళ్లాలన్న భయాందోళన పరిస్థితి ఉందన్నారు.

## వాహనాలు
# పెరిగినా విస్తరించని ఎర్రవల్లి రోడ్డు



**ఎర్రవల్లి, మే 17 (జనంసాక్షి):** నిత్యం వందలాది వాహనాలతో ఎర్రవల్లి గద్వాల రోడ్డు సందడిగా ఉంటుంది. రోజులు మారినా ఎర్రవల్లి రోడ్డు విస్తరించకపోవడంతో పలు ప్రమాదాలకు నిలయంగా మారింది. సింగిల్ రోడ్డు కావడంతో రాత్రివేళ వెళ్లే వారికి ఇబ్బందిగా మారింది. హైదరాబాద్ కర్నూల్ ప్రాంతాలకు వెళ్లే వారు ఈ మార్గం గుండా వెళ్లాల్సి ఉంటుంది.

## పండుగలు
# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు

**- మాదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి**



**ఉర్కొండ మే 17 (జనంసాక్షి) ;** గ్రామీణ పండుగలు కేవలం వేడుకలే కాక సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని కాంగ్రెస్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మదారం మాజీ సర్పంచ్ ద్యాప నిఖిల్ రెడ్డి అన్నారు. మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బొడ్రాయి పండుగకు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అయూబ్ పాషా, సర్పంచ్ రేణమ్మతిరుపతయ్య, ఉప సర్పంచ్ వెంకటయ్య ,కాంగ్రెస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గుంజ ఆదినారాయణ నాయకులు శివారెడ్డి, నర్సింహా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ కుమార్ కుటుంబానికి
# రూ.60 వేల ఆర్థిక సాయం అందజేత

**న్యాల్ కల్, మే 17, (జనంసాక్షి) :** మండలంలోని గుంజేట్టి గ్రామానికి చెందిన పట్లూర్ విజయ్ కుమార్ కుటుంబానికి ఆదివారం రూ.60000 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడడంతో .. ముఖ్యమంత్రి ఆర్థిక సాయం ద్వారా విడుదలైన రూ:60 వేల ఆర్థిక సాయాన్ని మాజీ జెడ్పిటిసి చంద్రప్ప ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో అధికార పార్టీ శ్రేణులు సాంబశివుడు, మల్లన్న, అంజన్న, గురయ్య స్వామి, వీరన్న, మొగులప్ప అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లను వేగవంతం చేయాలి



**- అదనపు కలెక్టర్ హరిప్రియ**

**జడ్చర్ల, మే 17 (జనంసాక్షి):** జడ్చర్లలోని పత్తి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ ఆదివారం పరిశీలించారు. కేంద్రంలో జరుగుతున్న కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ యార్డులో మొక్కజొన్న కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అకాల వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున, కొనుగోలు చేసిన పంటను ఎంతమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే సమీపంలోని గోదాములకు తరలించి సురక్షితంగా నిల్వ ఉంచాలని స్పష్టం చేశారు. రవాణాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు లారీలు, ట్రాక్టర్లను సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు పూర్తయిన వెంటనే లోడింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మార్కెట్‌లో హమాలీల కొరత లేకుండా తగిన సంఖ్యలో సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అకాల వర్షాల వల్ల రైతు నష్టపోకుండా, ధాన్యం తడవకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి బాలమణి, జడ్చర్ల తహసీల్దార్ నర్సింగ్ రావు, మండల వ్యవసాయ అధికారి, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలి

**- అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్**



**వనపర్తి బ్యూరో మే 17 (జనంసాక్షి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని, అదేవిధంగా గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్ ఆదేశించారు. ఆదివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ వరి కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగవంతంగా కొనసాగించాలని, అదే విధంగా గన్ని బ్యాగులు, హమాలీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతిరోజు జిల్లా వ్యాప్తంగా 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైనన్ని లారీలను అందుబాటులో ఉంచి, రైతులు ఇబ్బందులు పడకుండా ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత అవసరాల మేరకు నిర్దేశించిన కొనుగోలు కేంద్రాలకు అదనపు లారీలను పంపాలని ఆదేశించారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ కూడా వేగవంతం చేయాలని ఆదేశించారు. విషయంలో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలనీ, పోలీస్ అధికారుల సమన్వయంతో అన్లోడింగ్ చేయించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం వరి ధాన్యం కొనుగోళ్లు జరగాలని ఆదేశించారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని వేగంగా తూకం వేసి కేటాయించిన మిల్లులకు తరలించాలని సూచించారు.సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీ విశ్వనాథ్, జిల్లా మేనేజర్ ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# నిజమైన తెలంగాణా ఉద్యమకారులను గుర్తించి, గౌరవించాలి

**- తెలంగాణా జేఏసీ చైర్మన్ డాక్టర్ తూమోజు జగదీశ్వరా చారి**



కోహెడ మే 17: ( జనంసాక్షి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణా ఉద్యమ కారుల గుర్తింపు కోసం వేసిన కమిటీని స్వాగతిస్తున్నామని తెలిపారు. స్వరాష్ట్ర సాధన కోసం స్వచ్ఛందంగా, నిస్వార్థంగా పోరాడిన అసలైన తెలంగాణ ఉద్యమకారులను క్షేత్రస్థాయిలో గుర్తించి, వారికి తగిన గౌరవం, ప్రభుత్వ ఫలాలు అందించాలని తెలంగాణ జే ఏ సీ చైర్మన్ డాక్టర్ తుమోజు జగదీశ్వరా చారీ, మేధావులు, ఉద్యమకారులు డిమాండ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు సాగిన మలిదశ తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితం గడిపి, లాఠీ దెబ్బలు తిని, కెరీర్‌ను సైతం పణంగా పెట్టి పోరాడిన ఎందరో నిరుపేద, మధ్యతరగతి ఉద్యమకారులు నేడు గుర్తింపునకు నోచుకోక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమ కాలంలో రాజకీయాలకు అతీతంగా విద్యార్థులు, యువకులు, ప్రొఫెసర్లు, ఉద్యోగులు, కవులు,కళాకారులు అలాగే సామాన్య ప్రజలు సకలజనుల సమ్మె, మిలియన్ మార్చ్, సాగరహారం వంటి అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. అయితే, నేటికీ క్షేత్ర స్థాయిలో అనేకమంది అసలైన పోరాట యోధులు ఎలాంటి ప్రభుత్వ గుర్తింపు అలాగే ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉండిపోయారని, వారి వివరాలను సేకరించి ప్రత్యేక నివేదిక రూపొందించాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

**ముఖ్యమైన డిమాండ్లు - క్షేత్రస్థాయి సర్వే :** ప్రతి గ్రామం అలాగే మండల పరిధిలో ఉద్యమకాలంలో నమోదైన కేసులు, జైలు శిక్షలు, క్రియాశీల పాత్రను ప్రామాణికంగా తీసుకుని నిజమైన ఉద్యమకారుల జాబితాను సిద్ధం చేయాలి. అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అలాగే వృద్ధాప్యంలో ఉన్న ఉద్యమకారులకు ఉచిత వైద్య సదుపాయాలు, పెన్షన్, వారి పిల్లల విద్యా, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చారిత్రక గుర్తింపు ప్రాంతాల వారీగా ఉద్యమాన్ని నడిపిన నాయకులు, అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ భవిష్యత్తు తరాలకు తెలిసేలా స్మారక చిహ్నాలు లేదా డిజిటల్ రికార్డులను భద్రపరచాలని కోరారు. తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడిన ఉద్యమకారులను గౌరవించుకోవడం అంటే తెలంగాణ సమాజాన్ని గౌరవించుకోవడమేనని, ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధిత యంత్రాంగం స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఆయన పేర్కొన్నారు.

# వైభవంగా ఆర్ట్ ఆఫ్ గివింగ్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడాకారులకు కిట్ల పంపిణీ

**సంగారెడ్డి టౌన్ మే 17 (జనంసాక్షి):** సామాజిక సమతుల్యతకు విశ్వశాంతికి, మానవీయ విలువలకు దాతృత్వం మించిన ఆయుధం లేదని ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పిట్టల రమేష్ అన్నారు. షేర్ టు షైన్ పంచుకోవడం లోనే ఆనందం అనే థీమ్ తో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా ఆర్ట్ ఆఫ్ గివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంగారెడ్డి పట్టణ పరిధిలోని పోతిరెడ్డిపల్లి, రెడ్డి కాలనీలలో క్రీడాకారులకు వాలీబాల్ కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పిట్టల రమేష్ మాట్లాడుతూ.. వాలీబాల్ కిట్ల పంపిణీ కేవలం క్రీడలను ప్రోత్సహించే కార్యక్రమం మాత్రమే కాదని యువతలో సేవాభావం పరస్పర సహకారం, మానవత్వం పంచుకునే గుణం వంటి విలువలను పెంపొందించే సామాజిక చైతన్య కార్యక్రమంలో భాగంగా రూపుదిద్దుకుంటుందన్నారు. తద్వారా




ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంతో పాటు యువతను సానుకూల దిశగా నడిపించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలు సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెడ్డి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రామప్ప, సామాజిక కార్యకర్త కరణం మారుతీరావు, కాలనీ ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, మహేందర్, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచిన కేజీబీవీ విద్యార్థిని

**- కలెక్టర్ చేత ప్రశంస, నగదు బహుమతి అందజేత**



**చేర్యాల, మే17(జనంసాక్షి) :** చేర్యాల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ చదువుతున్న పీ. స్పందన 6వ తరగతి నుంచి కేజీబీవీ లోనే చదువుకుంటూ ఇంటర్మీడియట్ 2025 - 26 సంవత్సరంలో జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థికి రూ. 10 వేల బహుమతి పాటు ఉత్తమ పురస్కార ప్రశంసా పత్రాన్ని కలెక్టర్ కె. హైమావతి, డీఈఓ ఈ. శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. అనంతరం ఘనంగా సన్మానించారు. వరుసగా రెండు సంవత్సరాలు జిల్లా స్థాయిలో మొదటి స్థానాన్ని సాధిస్తున్న విద్యార్థులకు అధ్యాపక బృందాన్ని ప్రిన్సిపల్ కే.కృష్ణవేణి అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు జిల్లా జెండర్ అండ్ ఎక్యూటీ కోఆర్డినేటర్ డి. నర్మద, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ అధికారులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల హామీల అమలుకు కమిటీ వేయటం అభినందనీయం



**చేర్యాల, మే17 (జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలలో భాగంగా ఉన్న ఉద్యమకారుల కు ఇచ్చిన హామీలు 250 గజాల ఇంటి స్థలం, 25 వేల పెన్షన్, బస్ పాస్, గుర్తింపు కార్డు, ఇంటి నిర్మాణానికి పది లక్షల సహాయం సంక్షేమ పథకాలలో ఉద్యమకారులకు 20 శాతం రిజర్వేషన్ హామీలను నెరవేర్చుటకు కె.కేశవరావు అధ్యక్షతన కమిటీ వేయడం అభినందనీయమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేర్యాల మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య గౌడ్ , ఫోరం ప్రధాన కార్యదర్శి అందే అశోక్‌లు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు మండల ఉపాధ్యక్షులు ఎండీ. జహరుద్దీన్, మనోజ్, భాస్కర్,1969 ఉద్యమకారులు అంబటి నరసయ్య, చంద్రయ్య , ఉపేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వైన్స్ ముందు వ్యక్తి మృతి..

**పెద్ద శంకరంపేట, మే 17 (జనంసాక్షి):**

మండల కేంద్రమైన పెద్ద శంకరంపేట పట్టణంలోని శంకరంపేట వైన్స్ ముందు ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా నిజాంపేట మండలం బాచపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్ల అశోక్ 40 శంకరంపేట వైన్స్ లో మందు తీసుకొని పర్మిట్ రూంలో మద్యం సేవించి అకస్మాత్తుగా మరణించడంతో పెద్ద శంకరంపేటలో కలకలం రేపింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఏ ఎస్ఐ చంద్రమోహన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపడుతున్నారు. శంకరంపేట వైన్స్ ప్రధాన రహదారిపై ఉండడంతో వాహన చోదకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలుమార్లు ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ పర్మిట్ రూంలోనే మద్యం సేవించడం వెంటనే అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందిన పట్ల పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# మురుగునీటి కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం..

**- త్వరలో రూ.10 కోట్ల తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..**

**- పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**



**అమీన్పూర్, మే 17(జనంసాక్షి):** బీరంగూడ డివిజన్ పరిధిలోని జయలక్ష్మి నగర్, లక్ష్మి సాయి మెడోస్ కాలనీల మీదుగా వెళ్తున్న ప్రధాన మురుగు నీటి కాలువలో గల బండతో మురుగునీరు ఒకే చోట నిల్వ ఉండడంతో వెలువడుతున్న దుర్వాసన సమస్యను వారం రోజుల్లో పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఆదివారం అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి కాలువను పరిశీలించారు. అనంతరం కాలనీవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వారం రోజుల్లో బండను పూర్తిగా తొలగించి కాలువను శుభ్రపరచాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ ఎఇ గులాం ను ఆదేశించారు. కాలువ దుర్వాసన సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెడుతున్నామని తెలిపారు. బీరంగూడ డివిజన్ పరిధిలోని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. కాలనీలలో సీసీ రోడ్లు, యుజిడిల నిర్మాణం కోసం రూ.10 కోట్లు మంజూరు అయ్యాయని.. ఈ నెల 23వ తేదీన శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. తాము ఎదుర్కొంటున్న సమస్యను విన్నవించిన వెంటనే స్పందించి.. పరిష్కారం దిశగా కృషి చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ట్రాన్స్ ఫార్మర్ బిగించారు.. రక్షణ మరిచారు

**- భయాందోళన గురవుతున్న గుంజేట్టి తండావాసులు**



**న్యాల్ కల్, మే 17, (జనంసాక్షి) :** వ్యవసాయం, ఇంటి అవసరాల కోసం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఏర్పాటుచేసి సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయలేక అనునిత్యం భయాందోళనకు గురవుతున్నామని తండావాసులు వాపోతున్నారు. మండలంలోని గుంజేటి గ్రామపంచాయతీ పరిధిలోని గుంజేటి తండాలో దశాబ్దాల కాలంగా పలు కుటుంబాలు జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయం, పశుపోషణ ఆధారంగా జీవనం కొనసాగిస్తున్నారు. ప్రధాన రోడ్డు ప్రక్కనే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం, చుట్టూ కంచెను ఏర్పాటు చేయకపోవడంతో మూగ జీవాలు మృత్తివాత పడుతున్నాయని, చిన్నారులు విద్యుత్ ప్రమాదానికి గురయ్యే ఆస్కారం అధికంగా ఉందని తాండావాసులు వాపోతున్నారు. మండల విద్యుత్ అధికారులు దృష్టి సారించి కంచెను ఏర్పాటు చేయాలని తాండావాసులు కోరుతున్నారు.

# 50 కిలోల బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్



**చేర్యాల మే 17 (జనంసాక్షి) :** చేర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డుకు చెందిన మాచర్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ పోతుగంటి ప్రసాద్ గౌడ్ తన వంతు సహాయంగా 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో చీరల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్, కౌన్సిలర్ వెలుగల దుర్గయ్య, కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఖాజా, మామిడాల నాగరాజు, పచ్చిమడ్ల వెంకటయ్య, పాక చందు, కొండ మురళి పాల్గొన్నారు.

# విద్యార్థులకు నగదు పురస్కారం



**నంగునూరు, మే 17 (జనంసాక్షి):** పదో తరగతి ఫలితాల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో పాటు, క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు వెళ్లిన విద్యార్థులకు నగదు పురస్కారాలు లభించాయి. ఈ మేరకు సిద్ధిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.19వేల చొప్పున నగదు పురస్కారాలు అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలలో భాగంగా విద్యా విజయోత్సవం కార్యక్రమం నిర్వహించింది. సిద్ధిపేట జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సిద్దిపేటలోని ఇందిరానగర్ పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యా విజయోత్సవ సమావేశం జరిగింది. జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర వికాసానికి దోహదం చేసే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు పిలుపు ఇచ్చారు. ప్రైవేట్ పాఠశాలల్లో చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు పయ్యావుల రామస్వామి, ముంద్రాతి రమేశ్, మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు తొంట కనకయ్య, మాదాసి రమేశ్, ఆకుల సత్యనారాయణ, ఉపాధ్యాయులు దర్శనాల రాజ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై కోహెడ పోలీస్ దాడులు

**- ట్రాక్టర్ స్వాధీనం కేసు నమోదు**

**కోహెడ మే 17(జనంసాక్షి):** మండలంలోని బస్వాపూర్ గ్రామ శివారు లోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమ ఇసుక తవ్వకాలు మరియు రవాణాపై మెరుపు దాడులు నిర్వహించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం బస్వాపూర్ గ్రామ శివారు లోని మోయ తుమ్మెద వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో కోహెడ పోలీసులు తనిఖీలు చేపట్టారు. ట్రాక్టర్ ఇసుకతో లోడ్ చేయబడి వాగులో ఉండగా అట్టి ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు తరలిస్తున్న ఇసుక కు సంబంధించిన ఎటువంటి అధికారిక అనుమతులు అతని వద్ద లేవని పోలీసులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న వాహనం, వ్యక్తి వివరాలు ట్రాక్టర్ బి.ఏపీ 23-ఆర్ -6601, ట్రైలర్ టీజి -36-జ-1284 యజమాని - బొమ్మడ బోయిన సురేష్ తండ్రి నర్సయ్య , గ్రామం బస్వాపూర్ పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ కోహెడ పోలీస్ స్టేషన్‌కు తరలించి, నిందితుని పై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీస్ లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అలాగే జైలు శిక్ష కూడా తప్పదని ఎస్ ఐ పి అభిలాష్ హెచ్చరించారు.

# గొడవ తలెత్తి .. మనస్థాపం చెంది



**పాపన్నపేట, మే 17 (జనంసాక్షి) :** కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొడపాక శివారులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, కుటింబీకుల సమాచారం మేరకు వివరాలు .. గ్రామానికి చెందిన బేగరి ప్రేమయ్య (45) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని నెలలుగా మద్యానికి బానిస కావడంతో తరచు భార్య,భర్తల మధ్య గొడవలు చోటు చేసుకుంటూ ఉండేవి. శనివారం రాత్రి ప్రేమయ్య అతిగా మద్యం సేవించి ఇంటికి వెళ్లడంతో భార్య భర్తల మధ్య గొడవ కావడంతో మనస్థాపం చెందాడు. బహిర్ భూమికి వెళ్తానని చెప్పి బయటకు వెళ్ళి వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ మృతుడి కుటింబీకుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. మృతుడికి భార్య సునీత,ముగ్గురు కూతుర్లు ఉన్నారు.

# అదనపు కట్నం కోసం వేధింపులు

**- భర్త, అత్తమామలపై కేసు నమోదు**

**రేవల్లి, మే 18 (జనంసాక్షి):** పెళ్లయిన కొద్ది రోజులకే అదనపు కట్నం కోసం భర్త, అత్త మామలు తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారంటూ పోలీసులను ఆశ్రయించిన ఘటన గోపాల్ పేట మండలంలోని చాకలి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై జగన్మోహన్ తెలిపిన వివరాల ప్రకారం చాకలి పల్లి గ్రామానికి చెందిన కొత్తకోట స్వాతి (25), భర్త కొత్త చరణ్‌రెడ్డి జర్మనీలో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నారు. వీరిది ముత్సిలంపల్లి గ్రామం, అత్త మామలు మన్సూర్‌రెడ్డి, హేమలత ఆడపడుచు కలిసి అదనపు కట్నం కోసం వేధిస్తున్నారు. భర్త పెళ్లయిన 16 రోజులకే జర్మనీ వెళ్ళిపోయాడు. ఆ తర్వాత అదనపు కట్నం ఇస్తేనే జర్మనీకి రానిస్తామని, లేదంటే విడాకులు ఇస్తామని భర్తతో పాటు అత్తమామలు వేధించడం ప్రారంభించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు భర్త చరణ్‌రెడ్డి కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట ఎస్సై జగన్మోహన్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధికి మంత్రి సహకారం



**పుల్కల్, మే 17 (జనంసాక్షి):** ఆందోల్ నియోజకవర్గంలోని అన్ని మండ లాలు, గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలతో మండల్ డెవలప్మెంట్ నిధులను వెచ్చించి గ్రామాలను అభివృద్ధి పతంలో ముందుకు తీసుకువెళ్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ అన్నారు. మండల్ డెవలప్మెంట్ నిధులతో ఆదివారం మండల కేంద్రంలో రెండు లక్షల రూపాయలతో పదకొండు, పన్నెండు వార్డు ప్రజల కోసం బోరు వేయించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ వార్డుల్లో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకొని మంత్రి ఆదేశాలతో బోరు ను వేయించామని సీనియర్ నాయకులు బోయిని శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉదయ్ కుమార్, ఉప సర్పంచ్ ప్రవీణ్, కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు నరేందర్, శారద,రమేష్, అబిక్, విట్టల్, నాయకులు బుచ్చగౌడ్, భాస్కర్, శ్రీనివాస్,,ఇస్మాయిల్, మైలార్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు కోట వర్షిత్



**సంగారెడ్డి, మే 17 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయి స్విమ్మింగ్ పోటీలకు సంగారెడ్డి కి చెందిన కోట వర్షిత్ ఎంపికైనారు. ఆదివారం సంగారెడ్డి లోని డిఎస్ఏ స్విమ్మింగ్‌పూల్‌లో సంగారెడ్డి జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శేషవంత్ గౌడ్ ఆధ్వర్యంలో మొదటి సీనియర్ పురుషులు, మహిళా కేటగిరీలో జిల్లా స్థాయి స్విమ్మింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలకు 24 క్రీడాకారులు హాజరైనా రు. 11 ఈవెంటుల్లో 11 క్రీడాకారులు ఈ నెల హైదరాబాద్ అంబర్ పేట్ లో మే 24 న జరిగే రాష్ట్ర రాష్ట్ర స్థాయి కి ఎంపిక చేయడం జరిగింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన వారిలో మనోహర్ , ఫయాజ్, రిత్విక్ రెడ్డి, వయాజ్ ,కార్తీక్, కోట వర్షిత్ , కార్తీక్ , రెహమాన్ ఉన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ఉమ్మడి మెదక్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ , జిల్లా పేట అసోసియేషన్ అధ్యక్షులు సుభాష్ గౌడ్ చేతులు మీదుగా రాష్ట్ర స్థాయి కి ఎంపికైన వారికి మెడల్స్ ప్రదానం చెయ్యడం జరిగింది.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో ప్రజలు చురుకుగా పాల్గొని సహకరించాలి

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**గద్వాల నడిగడ్డ,మే 17 (జనంసాక్షి);** ఓటరు జాబితాను పరిశుభ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా, అనర్హుల పేర్లు తొలగించే లక్ష్యంతో ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం 25 జూన్ 2026 నుంచి ప్రారంభమై 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురణతో ముగుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా 25 జూన్ నుంచి 24 జూలై వరకు ఇంటింటి సర్వే నిర్వహించి బూత్ లెవల్ అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ముందుగానే ముద్రించిన ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని చెప్పారు.అనంతరం 31 జూలై 2026న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేసి,31 జూలై నుంచి 30 ఆగస్టు వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరిస్తారని తెలిపారు.31 జూలై నుంచి 28 సెప్టెంబర్ వరకు విచారణలు, ధృవీకరణ ప్రక్రియ కొనసాగి, 01 అక్టోబర్ 2026న తుది ఓటరు జాబితా ప్రచురిస్తారని వెల్లడించారు. ప్రతి ఓటరు తమకు అందించిన ఎన్యూమరేషన్ ఫారాన్ని జాగ్రత్తగా నింపి బి.ఎల్.ఓ లకు అందించాలని కలెక్టర్ సూచించారు. ఫారం నింపడంలో ఇబ్బందులు ఉంటే బి.ఎల్.ఓ లు సహాయం చేస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి బి.ఎల్.ఓ లు కనీసం మూడుసార్లు వెళ్లి ఫారాల పంపిణీ,సేకరణ చేపడతారని పేర్కొన్నారు. ఓటరు ఇంట్లో లేని పరిస్థితిలో కుటుంబంలోని పెద్ద సభ్యుడు ఫారం నింపి సంతకం చేసి సమర్పించవచ్చన్నారు. ఎవరైనా ఎన్యూమరేషన్ ఫారం అందుకోకపోతే సంబంధిత బి.ఎల్.ఓను సంప్రదించవచ్చని, అలాగే అధికారిక వెబ్‌సైట్లు సీఈఓ తెలంగాణ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ ద్వారా ఫారం పొందవచ్చని తెలిపారు. "బుక్ ఎ కాల్ విత్ బి.ఎల్.ఓ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఆన్‌లైన్‌లో తనిఖీ చేసుకోవచ్చని తెలిపారు. 2002 ప్రత్యేక సవరణ జాబితాలో పేరు లేకపోయినా, 2024 ఎన్నికల్లో ఓటు వేసిన వారు తమ తల్లిదండ్రులు లేదా తాత ముత్తాతల వివరాలను నమోదు చేసి దీూా బిఎల్ ఓ సహాయంతో వివరాలు గుర్తించుకోవచ్చన్నారు. ఇంటి చిరునామా మారిన ఓటర్లు 31 జూలై 2026 తర్వాత ఫారం-8 ద్వారా చిరునామా మార్పు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.ఈ మార్పులు క్లెయిమ్స్, అభ్యంతరాల కాలంలో పరిశీలించి తుది జాబితాలో చేర్చబడతాయని చెప్పారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన యువత ఫారం-6 ద్వారా కొత్త ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.01 అక్టోబర్ 2026 నాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసుకునే వారు కూడా బి.ఎల్.ఓల ద్వారా ఫారం-6 తీసుకుని దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఎన్యూమరేషన్ ఫారం సమర్పించేందుకు ఆధార్‌కార్డు తప్పనిసరి కాదని, ఓటరు ఇష్టపడితే మాత్రమే ఆధార్ నంబర్ నమోదు చేయవచ్చని స్పష్టం చేశారు. ఫారంలో ముద్రించిన ఫోటో పాతదిగా లేదా తప్పుగా ఉంటే



తాజా ఫోటో జతచేసి సమర్పించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలు, నగరాలు లేదా విదేశాల్లో ఉద్యోగాలు చేస్తున్న ఓటర్ల తరపున కుటుంబ సభ్యులు ఫారం సమర్పించవచ్చని తెలిపారు. కుటుంబమంతా బయట ఉన్న పరిస్థితిలో ఆన్‌లైన్ సదుపాయం ద్వారా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించవచ్చన్నారు.ఎన్యూమరేషన్ దశలో ఎలాంటి పత్రాలు సమర్పించాల్సిన అవసరం లేదని కలెక్టర్ తెలిపారు.అయితే ఓటరు అర్హతపై సందేహం వచ్చినప్పుడు మాత్రమే సంబంధిత అధికారులు అవసరమైన పత్రాలు కోరవచ్చన్నారు. గుర్తింపు కార్డులు, జనన ధృవపత్రం, పాస్‌పోర్ట్, విద్యార్హత ధృవపత్రాలు, కుల ధృవపత్రాలు, నివాస ధృవపత్రాలు తదితర పత్రాలు అవసరమైతే సమర్పించవచ్చని పేర్కొన్నారు. ఓటర్లు అందరూ ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని సరైన వివరాలు అందించాలని తద్వారా పారదర్శకమైన, ఖచ్చితమైన ఓటరు జాబితా తయారీలో సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ప్రతిరోజు 40 నిమిషాలపాటు నడక తప్పనిసరి - ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ రమేష్ చంద్ర

**- జెడ్పీ మైదానంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం**

**- ఆరోగ్యాన్ని మించిన ఆస్తి ఏది ఉండదు,రోజూ తీసుకునే ఆహారంలో ఉప్పును తగ్గించాలి - డాక్టర్ రమేష్ చంద్ర**

**నాగర్ కర్నూల్, మే 17 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ప్రపంచ రక్తపోటు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జడ్పీ మైదానంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ రమేష్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్‌కు హైపర్‌టెన్షన్‌పై పలు ముఖ్య సూచనలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, నిత్య ఆహారంలో ఉప్పు వాడకాన్ని తగ్గించాలని, మితంగా ఆహారం తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని తెలిపారు. హైపర్‌టెన్షన్‌కు గురికావడం లేదా దాని నుండి దూరంగా ఉండడం చాలా వరకు మన జీవనశైలిపై ఆధారపడి ఉంటుందని చెప్పారు. అనవసర



విషయాలపై ఆందోళన చెందకుండా ప్రశాంతమైన జీవనం గడపాలని, మానసిక ప్రశాంతతతో ఉంటే అనేక అనారోగ్య సమస్యలను దూరం చేసుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, నియమిత వ్యాయామం, సమతుల్య ఆహారం ద్వారా రక్తపోటును నియంత్రణలో ఉంచుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లాస్‌మేట్స్ క్లబ్ ఫౌండర్ రాఘవేందర్, సీనియర్ జర్నలిస్టులు కందికొండ మోహన్, మల్లేష్, నేతాజీ, వాకింగ్ వండర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు శాలువలతో ఘన సన్మానం

**- ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.మాధవి**

**నాగర్ కర్నూల్, మే 17 (జనంసాక్షి):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాల ముగింపు సందర్భంగా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల నాగర్ కర్నూల్ నందు ప్రిన్సిపల్ జి. మాధవి సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్ చంద్రకళ ఆధ్వర్యంలో కళాశాల కరపత్రాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన డైరీ గ్రూప్ విద్యార్థి ఆంజనేయులుకు 1000 మార్కులకు గాను 945 మార్కులు సాధించిన సందర్భంగా ప్రిన్సిపల్ మాధవి శాలువలతో ఘనంగా సత్కారం చేశారు. ఈ కళాశాలలో ఎంపీసీ, బై.పి.సి, సీఈసీ హెచ్‌ఈసి, గ్రూపులతోపాటు ఒకేషనల్ కోర్సులలో ఆటోమొబైల్ ఇంజనీరింగ్ టెక్నీషియన్, కన్స్ట్రక్షన్ టెక్నాలజీ, డైరీ టెక్నాలజీ కోర్సులు ఉన్నాయని, ఉర్దూ హెచ్.ఈ.సి.గ్రూప్ లలో విద్యార్థులకు అడ్మిషన్లు ఉన్నాయని అర్హులైన ప్రతి విద్యార్థి కళాశాలలో ప్రవేశం తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతిభ



కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాశాల అభివృద్ధికి తోడ్పాటు అయినా వారిని ఈ కార్యక్రమంలో కళాశాలవిద్యార్థులు అధ్యాపకులు రాజయ్య, శిరీష, తస్కిన్, నరేందర్ గౌడ్, నాగరాజు, రాజశేఖర్, తుకారాం, సిబ్బంది హిమకుమారి, మంజుల, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహా సమావేశం విజయవంతం చెయ్యాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య**

**ఖిల్లా ఘనపురం,17, మే, (జనంసాక్షి):** ఈ నెల 19 నా మంగళవారం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా పార్టీవనపర్తి కార్యాలయంలో పార్టీ సన్నాహా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మెట్టు శ్రీనివాసులు హాజరు కానున్నారు అని స్థానిక బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా రాళ్ళ కృష్ణయ్య మాట్లాడుతూ పార్టీ భవిషత్తు కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశంనికి మండల పరిధిలోని అన్ని గ్రామల పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామానికి ఐదు మందికి తక్కువ కాకుండ హాజరు కావాలని తెలిపారు.

## ర్యాంకులు సాధించిన విద్యార్థులను సన్మానించిన కళాశాల బృందం



**వనపర్తి రూరల్, మే 17, (జనంసాక్షి):** ఆదివారం ప్రకటించిన తెలంగాణ ఈఎపిసిఈటి 2026 ఫలితాలలో వనపర్తి రావూస్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన్నారు. బి.బద్ర శ్రీనివాస్ హాల్ టికెట్ నెంబర్ 2624E07018, ర్యాంకు 2460, మార్క్స్ 78.54, ఆర్ మాధవి హాల్ టికెట్ నెంబర్ 2613D10144, ర్యాంకు 14613, మార్క్స్ 61.60, వి.సుప్రజా హాల్ టికెట్ నెంబర్ 2622C10106, ర్యాంకు 18628, మార్క్స్ 56.09, బి సంతోష్ నాయుడు హాల్ టికెట్ నెంబర్ 2622జూ01538, ర్యాంకు 25180, మార్క్స్ 53.51, అబ్నాన్ ర్యాంకు 28416, మార్క్స్ 52.55 గా ర్యాంకులు సాధించిన్నారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం శ్రీరామ్ కుమార్, ఎ.శ్రీనివాస్, కె.శ్రీనివాస్, అమరేందర్, బి.రమేష్ రెడ్డిలు విద్యార్థులను అభినందించారు.

## సామాన్యులపై నిత్యవసరాల సరుకుల భారం మోపిన..బిజెపి ప్రభుత్వం

**- పథకాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిన.నరేంద్ర మోడీ ప్రభుత్వం**

**- కూలి పనులు చేసుకోని బతుకుతున్నవారిపై జిఎస్టి.మోపుతున్న..బిజెపి**

**మహమ్మదాబాద్,ఏప్రిల్ 17 (జనంసాక్షి):**

పేదప్రజలకు నిత్యఅవసరాల సరుకులు ధరలు పెంచి.తీవ్రఇబ్బందులకు గురిచేస్తున్నారని, గాధిర్యాల్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ, యువనాయకుడు బచ్చనోళ్ల కృష్ణయ్య,బిజెపి,కాంగ్రెస్ పార్టీలపై,త్రివరా విమర్శలుచేశారు.ఆదివారంనాడ ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోఉన్న బిజెపి రాష్ట్రంలోఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు.పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి.సామాన్య ప్రజల జేబులుచిల్లు కొడుతున్నారు.మండిపడ్డారు.రెక్కాడితేకాని డొక్కాడని ఈరోజుల్లో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం.ధరలు పెంచి.కోట్ల రూపాయలతో.తమపార్టీల సభలను నిర్వహిస్తున్నారు. ప్రజాధనం వృధాచేసి.రాష్ట్రా ప్రభుత్వం.కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం కూలి పనులుచేస్తూ..బతుకుతున్నవారికి జీఎస్టీ అవసరమా.

**నిత్యవసరాల సరుకుల ధరలు పెంచిన.. బిజెపి**

సామాన్యమైన ప్రజలు వంట చేసుకుని అన్నం తినాలంటే.తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఉప్పు,నూనె,పప్పు,వంట చేసుకోవడానికి అవసరపడే.సరుకులపై బిజెపి ప్రభుత్వం ధరలు పెంచడంతో.ప్రజలు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇలా ధరలు పెంచి.ప్రజలపై భారం మోపుతున్న.బిజెపి ప్రభుత్వం పనితీరు సరికాదు.ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం కళ్లుతెరిచి.సామాన్య ప్రజలు పడే కష్టాన్ని గుర్తించి.నిత్యఅవసరల సరుకులు ధరలు వెంటనే తగ్గించాలి.

**-ఎన్నికల్లో ఒకమాట ఎన్నికల తర్వాత మరొక మాట..**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో 500,కే సిలిండర్ హామీఇచ్చింది.తీరా చూస్తే.పదకొండు వందలు పెట్టి సిలిండర్ కొనవాల్సి వస్తుంది.మిగతా అమౌంటు అకౌంట్లో పడుతాయని ఎన్నికల ముందు చెప్పడం జరిగింది.కేవలం అకౌంట్లో40,రూపాయల మాత్రమే పడుతున్నాయి.ఇలా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని.ప్రభుత్వాన్ని కోరారు.

## తూకం వద్ద రెండున్నరా కేజీలు..

# రైస్ మిల్లు వద్ద రెండున్నరా కేజీల ధాన్యం తరుగు తగదు

**- ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి**

**శివ్వంపేట మే 17 (జనంసాక్షి):** రైతుల కష్టాన్ని తాలు, తేమ పేరిట మిల్లర్లు మిల్లుల వద్ద 2 కేజీల చొప్పున, అలాగే కాంట వద్ద ధాన్యాన్ని తూకం వేసే సమయంలో రెండున్నర కిలోల తరుగు, మొత్తం ఒక క్వింటాలుకు 5కేజీలు దోచుకోవడం ఎంతవరకు సమంజసమని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి ప్రశ్నించారు. ఆదివారం ఆమె శివ్వంపేట మండలం చిన్నగొట్టి ముక్ల, అలాగే చెన్నాపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను ఆమె బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆకస్మికంగా సందర్శించి, ధాన్యం కుప్పలను పరిశీలించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడి వారి కష్టాలను అడిగి తెలుసుకున్నారు. వరి కోతలు కోసి 20 రోజులు అయినా, ధాన్యాన్ని ఆరబెట్టుతూ పదిహేను రోజులు గడుస్తున్న అటు అధికార యంత్రాంగంలో, ఇటు రైస్ మిల్లర్లలో ఎటువంటి చలనం లేదని, అధికారులు నిమ్మకు నీరెత్తని వైఖరిని అవలంబిస్తూ, రైతుల ఉసురు పోసుకుంటున్నారని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రైతులను కష్టాలపాలు చేసిందని ఆమె అన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా త్వరతగతిన తూకం వేసి ధాన్యన్ని రైస్మిల్ లకు తరలించాలని ఆమె పలువురు అధికారులతో ఫోన్లో మాట్లాడుతూ ఆదేశించారు. ఈ సమయంలో ఎమ్మెల్యే వెంట మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, చెన్నాపూర్ సర్పంచ్ కుమార్, మాజీ ఎంపీటీసీ నర్సింగరావు, పర్కిబండ మాజీ సర్పంచ్ పూల అర్జున్, నాయకులు యాద గౌడ్, బోళ్ల బిక్షపతి, బోళ్ల ఆంజనేయులు, పాపయ్య చారి తదితరులు ఉన్నారు.



# రాష్ట్రస్థాయి ఆదర్శ ఐక్యరాజ్య సమితిలో సిద్దిపేట విద్యార్థుల ప్రతిభ

**- ఐదు బహుమతులు పొందిన విద్యార్థులు**

**నంగునూరు, మే 17 (జనంసాక్షి):** రాష్ట్రస్థాయిలో నిర్వహించిన ఆదర్శ ఐక్యరాజ్య సమితిలో సిద్ధిపేట జిల్లా విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 24 విభాగాల్లో ఐదు విభాగాల్లో సిద్ధిపేట జిల్లా విద్యార్థులు బహుమతులు పొందడం విశేషం. పాఠశాల విద్యాశాఖ, తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ టీజీఐఆర్డీలో పీఎం శ్రీ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో న మోడల్ యునైటెడ్ నేషన్స్ (ఐక్యరాజ్యసమితి) నమూనా సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సిద్దిపేట జిల్లాకు చెందిన విద్యార్థులు ఐదు బహుమతులు పొందారు. గత మార్చి నెలలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ప్రతి జిల్లా నుండి 11 మంది విద్యార్థుల చొప్పున ఈ రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్నారు. మొత్తం 23 జిల్లాల నుండి ప్రతి జిల్లాకు 11 మంది విద్యార్థుల చొప్పున ఈ పోటీలలో పాల్గొన్నారు. పలు అంతర్జాతీయ అంశాలపై విద్యార్థులు వివిధ బృందాలుగా విడిపోయి ప్రసంగించారు. ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క దేశం పేరుతో ఈ పోటీలలో పాల్గొన్నారు. బహుమతులు పొందిన సిద్దిపేట జిల్లాకు చెందిన ఇబ్రహీం నగర్ టీజీఎంఎస్ కు చెందిన ధనుజ, ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు అంజలి, ఆనంది ఇర్కోడ్ టీజీఎంఎస్ కు చెందిన యశోవర్ధన్ లు నిరాయుధీకరణ మరియు అంతర్జాతీయ భద్రతా కమిటీ విభాగంలో,



ఇందిరానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మాన్వి అంతర్జాతీయ ప్రెస్ విభాగంలో బహుమతులు పొందారు. ఈ కార్యక్రమానికి సమగ్ర శిక్ష అసిస్టెంట్ స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు గడ్డమీది రథంగపాణి రెడ్డి సమన్వయం చేశారు. సిద్దిపేట జిల్లా విద్యార్థులకు గైడ్ టీచర్ గా ఎండి అష్రఫ్ అహ్మద్ వ్యవహరించారు. సిద్దిపేట జిల్లా విద్యార్థులు బహుమతులు పొందడం పట్ల జిల్లా సాంఘిక శాస్త్ర పోరం అధ్యక్షులు మామిడి పూర్ణచందర్ రావు, గౌరవ అధ్యక్షులు మామిళ్ల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వీరభత్తిని చంద్రమౌళి, జిల్లా ఆర్థిక కార్యదర్శి వై రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఫోరం సభ్యురాలు నీరజ హర్షం వ్యక్తం చేశారు.

# అభివృద్ధి, ప్రజారోగ్యమే ప్రధానమంటు..!

**– కార్మికులతో కలిసి పారిశుద్ధ్య చర్యలు చేపట్టిన చీకుర్తి యువ సర్పంచ్**

న్యాల్ కల్, మే 17, (జనంసాక్షి) : సర్పంచ్.. సర్పంచ్ అంటే ఎంతో బాధ్యత కలిగిన పదవి. ఎన్నికల్లో.. సర్పంచ్ ఎన్నికలే చాలా కీలకం. ఏ ఎన్నికల్లో లేని సందడి, హడావిడి, పోటాపోటీగా సర్పంచ్ ఎన్నికల్లోనే చూస్తూ ఉంటాం. పార్టీలకతీతంగా పోటీపడి గెలిచేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి విజయం సాధిస్తుంటారు. కొందరు అభివృద్ధి లక్ష్యంగా పాలన సాగిస్తుంటారు. అయితే మండలంలోని చీకూర్తి గ్రామానికి చెందిన యువ సర్పంచ్ తనదైన శైలిలో పాలన సాగిస్తూ స్థానిక ప్రజానికం మన్ననలను పొందుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

**తనదైన శైలిలో యువ సర్పంచ్ రమేష్...**

మండలంలోని చీకూర్తి గ్రామానికి చెందిన యువ సర్పంచ్ మేత్రి రమేష్ పార్టీలకు అతీతంగా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గ్రామ పెద్దలు, అధికార పార్టీ నేతల సహాయ సహకారాలతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. దాదాపు 2000 వేల పై చీలుక జనాభా కలిగిన గ్రామంలోని 8 వార్డుల్లో సమస్యలు పరిష్కరించేందుకు దిశా నిర్దేశం, కార్యాచరణాన్ని చేపట్టారు.

**కార్మికులను కలిసి నేరుగా పారిశుద్ధ్య పనులు..**

గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో కలిసి పలు అభివృద్ధి, పారిశుద్ధ్య పనులను నేరుగా చేపట్టారు. గ్రామంలోని వివిధ కాలనీలో నెలకొన్న పారిశుద్ధ్యాన్ని





కార్మికుల తో కలిసి మెరుగు పరిచారు. గ్రామంలోని రెండు ఊపరితల, మరో రెండు నీటి ట్యాంకులను నేరుగా బ్లీచింగ్ వేసి శుభ్రపరిచి మెరుగు పరిచారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద ఉన్న శ్రీ మహాత్మా బసవేశ్వర్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పలు దేవాలయాల వద్ద అపరిశుభ్రతో నెలకొన్న ప్రదేశాల్లో ప్రత్యేకంగా మట్టి వేసి మెరుగు పరిచారు. ప్రభుత్వం, ప్రభుత్వ యంత్రాంగం చొరవతో గ్రామంలో పలుచోట్ల సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులు చేపట్టడంతో యువ సర్పంచ్ మేత్రి రమేష్ చొరవ పట్ల స్థానిక ప్రజానికం ఒకింత సంతోషం వ్యక్తం చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**- నలుగురు వ్యక్తుల అరెస్టు నగదు స్వాధీనం**



**చేర్యాల మే 17(జనంసాక్షి):** పేకాట ఆడుతున్న స్థావరంపై దాడులు చేసి నగదు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చేర్యాల ఎస్ఐ గూడ అపూర్వరెడ్డి తెలిపారు. పోలీసుల వివరాలు ప్రకారం ఈ నెల 15న రాత్రి మండలంలోని గుర్జకుంట గ్రామంలోని ఓ రైతు వ్యవసాయ బావి వద్ద పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు వెళ్లి పేకాట ఆడుతున్న కర్ణాకర్, ఉపేందర్, రాజు, రామచంద్రంలను పట్టుకొని విచారించగా అక్కడ ఉన్న రూ.2200 నగదు, ఓ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## అకాల వర్షాలతో రైతులు నష్టపోతుంటే కాంగ్రెస్ నేతలు ప్రెస్‌మీట్లతో కాలక్షేపం

**- "సిగ్గులేని ప్రభుత్వానికి రైతులే బుద్ధి చెబుతారు"**

**- బీఆర్ఎస్ మండల నాయకుడు గంజి కృష్ణ**



**మిడ్జిల్. మే 17(జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గంలో అకాల వర్షాలతో మార్కెట్ యార్డుల్లో మొక్కజొన్న పంటలు తడిసి రైతులు కన్నీరు మున్నీరవుతుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రచార హంగామాలతో కాలక్షేపం చేస్తోందని మిడ్జిల్ మండలానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంజి కృష్ణ మండిపడ్డారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలై రైతులు నిస్సహాయ స్థితిలో రోదిస్తుంటే, "మాది రైతు ప్రభుత్వం" అంటూ ప్రెస్‌మీట్లు పెట్టుకోవడం తప్ప రైతులకు ఉపయోగపడే చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటూ రైతులను మోసం చేయడం కాంగ్రెస్ నాయకులకు అలవాటైందని, నిజంగా చిత్తశుద్ధి ఉంటే తడిసిపోయిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి, ఎలాంటి షరతులు లేకుండా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే జడ్చర్ల నియోజకవర్గంలో తమ ప్రియతమ నాయకుడు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ ఆందోళనలు చేపట్టి రైతుల తరఫున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఇటీవల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ భర్త అల్వాల్ రెడ్డి "లక్ష్మారెడ్డి నా టార్గెట్" అంటూ చేసిన వ్యాఖ్యలపై కూడా గంజి కృష్ణ ఘాటుగా స్పందించారు. "మా నాయకుడు లక్ష్మారెడ్డిని విమర్శించే స్థాయి కూడా లేని నాయకులు రాజకీయ ప్రగల్భాలు పలుకుతున్నారు. ముందుగా రైతుల సమస్యలు చూసుకోవాలి గానీ చౌకబారు విమర్శలతో ప్రజలను మభ్యపెట్టొద్దు" అని విమర్శించారు. "లక్ష్మారెడ్డి అనుచరులు నా వెంట్రుకతో సమానం" అని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ నాయకులకు కౌంటర్ ఇస్తూ, "ముందు వారికి వెంట్రుకలు ఉన్నాయో లేదో చూసుకోవాలి" అంటూ రాజకీయ పంచ్ విసిరారు.

## అంతర్జాతీయ న్యూరోసర్జికల్ సదస్సులో డా. నాగార్జున

**వెల్దండ మే 17 (జనంసాక్షి) :** అంతర్జాతీయ న్యూరో సర్జన్ మెస్సిన్ 2026 సదస్సులో వెల్దండ మండలం కొట్ర గ్రామానికి చెందిన డాక్టర్ నాగార్జున భూత్కూరి (ఉస్మానియా ఆసుపత్రి న్యూరో సర్జన్) పాల్గొన్నారు. ముంబైలో న్యూరలాజికల్ సొసైటీ ఆఫ్ ఇండియా సహకారంతో నిర్వహించిన ప్రతిష్టాత్మక అంతర్జాతీయ న్యూరోసర్జికల్ సదస్సు మెస్సిన్ 2026 సదస్సు నిర్వహించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రముఖ న్యూరోసర్జన్లు, అంతర్జాతీయ అధ్యాపక సభ్యులు హాజరైన ఈ సదస్సు, సమకాలీన న్యూరోసర్జికల్ పరిజ్ఞానం మరియు వైద్య సహకారాన్ని పెంపొందించేందుకు కీలక వేదికగా నిలిచింది. సదస్సు సందర్భంగా డాక్టర్ నాగార్జునకు ప్రపంచ ప్రఖ్యాత న్యూరోసర్జన్లు, వైద్య రంగంలోని దిగ్గజాలతో ప్రత్యక్షంగా చర్చించే అవకాశం లభించింది. ముఖ్యంగా సెరెబ్రోవాస్కులర్ మరియు స్కల్ బేస్ న్యూరోసర్జరీలో తన మార్గదర్శక కృషికి అంతర్జాతీయ గుర్తింపు పొందిన ప్రముఖ వాస్కులర్ న్యూరోసర్జన్ రాబర్ట్ స్పెట్జ్లర్తో సమావేశమై ఆధునిక మైక్రోసర్జికల్ పద్ధతులు, న్యూరోసర్జరీలో తాజా పురోగతులపై చర్చించారు.